క్లుప్తంగా

టైలర్స్‌ను గుర్తించి ఆదుకున్న ప్రభుత్వం



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న టైలర్స్ సంఘ నాయకులు

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వం టైలర్స్‌ల కష్టాన్ని గుర్తించి ఆర్థికంగా ఆదుకుందని టైలర్స్ సంఘ అధ్యక్షుడు ఖాజా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా పట్టణంలోని టైలర్స్ సంఘం నాయకులు బుధవారం పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా బయల్దేరి రాచర్ల గేటు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం టైలర్స్‌ను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. అటువంటి నాయకుడిని టైలర్స్ డే సందర్భంగా గుర్తుచేసుకోవడంతో పాటు కృతజ్ఞతలు తెలియజేయడం తమ కనీస ధర్మంగా భావిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో టైలర్స్ వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టైలర్స్ సమస్యలను ఐక్యంగా సాధించుకునేందుకు అందరం కలిసికట్టుగా ఉండాలని సూచించారు. టైలర్స్ సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. టైలర్స్ సంఘ నాయకులు వలిబాషా, రమణ, శ్రీను, ప్రసాదు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: దర్జీలు ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని టైలర్స్ అసోసియేషన్ నాయకులు రాఘవయ్య, చెన్నారావు, పిల్లి చిన్న, రమణయ్య అన్నారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హోవే జయంతి సందర్భంగా బుధవారం కొనకనమిట్లలో టైలర్స్ డే వేడుకలు నిర్వహించారు. విలియం హోవే చిత్రపటానికి పూలమాలలు వేశారు. బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. సీనియర్ టైలర్లను సభ్యులు సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చెన్నారావు, కార్యదర్శిగా కొండారెడ్డితో పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.చిన్న, సీహెచ్ కొండారెడ్డి, రమణయ్య, చెన్నారావు, సుబ్బయ్య, యలమంద పాల్గొన్నారు.

కురిచేడు: టైలర్స్ డేను మండలంలోని టైలర్లు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక బస్టాండు సెంటరులో పతాకావిష్కరణ చేశారు. కుట్టుమిషన్ సృష్టికర్త విలియం హోవే చిత్రపటానికి పూజ చేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టైలర్లు పాల్గొన్నారు.

వలంటీర్‌కు గాయాలు



వలంటీర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేపీ

గిద్దలూరు రూరల్: కొమరోలు మండలం హసనాపురానికి చెందిన వలంటీర్ సుధారాణి రోడ్డు ప్రమాదంలో గాయపడి పట్టణంలోని డీజీఆర్ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న గిద్దలూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి బుధవారం వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ నాయకులు బాదం గోపాల్, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

వైఎస్సార్ సీపీలో 100 కుటుంబాల చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన స్థానికులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ గెలుపే ప్రతి కార్యకర్త ధ్యేయం కావాలని గిద్దలూరు ఇన్‌చార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని నల్లబండ బజారులో 100 కుటుంబాలు ఆయన సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ నాయకుడు చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేస్తూ పార్టీ విజయానికి దోహదపడాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అద్భుత పరిపాలన కొనసాగుతుందన్నారు. వలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే పథకాలు చేరుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన సాగిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్షాలు బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దొంతా లక్ష్మీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, మిత్రారెడ్డి, హోరోన్, రామక్రిష్ణ, తిమ్మాపురం మాజీ సర్పంచ్ కోటా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



ఉత్తమ వలంటీర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొమరోలు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని గిద్దలూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత స్థానిక షిర్డీసాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే కేపీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఎంపీడీఓ కార్యాలయం వద్దకు చేరారు. సమావేశంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గం పులివెందుల నియోజకవర్గానికి పోటీ పడుతూ 81 వేలపై చిలుకు మెజారిటీతో పార్టీని గెలిపించారని తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే రాంబాబు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో తాను వందకు వందశాతం హామీలు, పనులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో పూర్తి చేశానని, 50 శాతానికి పైగా అభివృద్ధి, నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. స్థానికంగా ఉండి వైఎస్సార్ సీపీ కార్యకర్తలను, ప్రజలను రోజూ కలుస్తూ గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. దేశానికి రక్షణగా ఉంటూ సేవ చేస్తున్న ఆర్మీ జవాన్లు, మాజీ సైనికులకు సేవ చేసుకునే అవకాశం తనకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. మాజీ సైనికులకు పనుల కోసం సుదూరంలో ఉన్న జిల్లా కేంద్రం ఒంగోలు వెళ్లకుండానే జిల్లా సైనిక ఆఫీసర్లను వారానికి మూడు రోజులపాటు గిద్దలూరు వచ్చే విధంగా కలెక్టర్‌తో మాట్లాడానని, వారు సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం వలంటీర్లను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఘనంగా సన్మానించారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు హటేల్‌పీరా, రత్నాలు, ప్రదీప్‌కుమార్, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు మౌలాలీ, సుభానీ, తిరుమలయ్య, రమణయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాయకులు బాదం వేణుగోపాల్, చిన్న సుబ్బరాయుడు, వెంగయ్యచౌదరి, గజ్జలకొండ సుబ్బయ్య, చదుళ్ల రమణారెడ్డి పాల్గొన్నారు.

ఆశయంతో సేవ చేసేవారే వలంటీర్లు



వలంటీర్లను సత్కరిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: ఆశయంతో సేవ చేసే వలంటీర్లు జగనన్న సైనికులైతే.. గత ప్రభుత్వంలో ఆశతో పని చేసింది జన్మభూమి కమిటీలని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక తాలూకా క్లబ్ సమావేశం హాలులో వలంటీర్లకు వందనం కార్యక్రమం బుధవారం జరిగింది. దర్శి మండలం, పట్టణంలోని సేవా వజ్ర మంచాల నాగరాజు,సేవా రత్నలు బుజ్జయ్య, జూపల్లి కనకదుర్గ, లక్కు అనీల్ కుమార్, మేడం రవిచంద్రారెడ్డి, నాదెండ్ల యల్లయ్యలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,శివప్రసాద్‌రెడ్డిలు ఘనంగా సత్కరించారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ 1250 మంది వలంటీర్లకు తమ సొంత నిధులతో రూ.5 లక్షలు బీమా అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పోస్టుల్లో వలంటీర్లకు రిజర్వేషన్ ఇవ్వాలని సీఎంను కోరుతామని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే అయిన తనకు నెలకు వచ్చే పెన్షన్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు వచ్చే లక్ష రూపాయల జీతం వలంటీర్ల ఖాతాకు వారి సంక్షేమానికి వేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి రాజన్నకు మించిన పాలన జగనన్న అందిస్తున్నారని చెప్పారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, ఎంపీపీ సుధారాణి, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, వైస్ ఎంపీపీ కొరివి ముసలయ్య, సోము దుర్గారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, నెడ్ క్యాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ హనుమతరావు, కమిషనర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి ,కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, ఆవుల జ్యోతి, జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరి బాబూరావు, సర్పంచ్‌లు రాము, సుబ్బారెడ్డి, కొరివి కోటయ్య, బాదం చిన్నరెడ్డి, విజయ్, వార్డు ఇంచార్జ్‌లు రవి, చెరుకూరి జగన్, మజ్జువలి, కోరె సుబ్బారావు, అంకబాబు, గంజి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం

- తాటిపర్తి చంద్రశేఖర్



తాటిపర్తిని సన్మానిస్తున్న గ్రామస్తులు

యర్రగొండపాలెం: రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జగనన్న ప్రభుత్వం ముందుకెళ్తోందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎనలేని అభివృద్ధి సాధించిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని అమానిగుడిపాడులో జరిగిన శేషమ్మ తిరునాళ్లలో ఆయన మాట్లాడారు. పాలనను ప్రజల చెంతకు చేర్చాలన్న ఉద్దేశంతో గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్సార్ క్లీనిక్‌లను ఏర్పాటు చేశారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టి ఇంటింటికీ సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్య ఎక్కువగా ఉందని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కారించేందుకు వెలిగొండ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి జగనన్న పూర్తి చేశారని చెప్పారు. త్వరలో ఆ ప్రాజెక్టును ఆయన ప్రారంభిస్తారని, వచ్చే సీజన్‌లో నీటిని విడుదల చేస్తారని హర్షధ్వానాల మధ్య అన్నారు. అన్ని వర్గాల పేదలకు అందిస్తున్న పథకాలు సజావుగా కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ కాలంలో పడిన బాధలు పునరావృత్తం కాకుండా జాగ్రత్త పడుదామని, జగనన్నతో పాటు తనను దీవించాలని కోరారు. ముందుగా శేషమ్మ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ నాయకులు చంద్రశేఖర్‌కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, నాయకులు వడ్లమూడి వెంకట కోటయ్య, నూతి కోటమ్మ, మందా ఇస్సాక్, యాగంటి లక్ష్మయ్య, పుచ్చకాయల అచ్చయ్య, నల్లేరు కొండయ్య పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ



తాటిపర్తి చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం: శ్రీ పార్వతి త్రిపురాంతకేశ్వర స్వామి దేవస్థానంలో ఆదిత్యాధి నవగ్రహ, కాలభైరవ సహిత ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు వేదపండితుల మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తజనులు నినాదాలతో మార్మోగింది. త్రిపురాంతకం దేవస్థానంలో ఈ నెల 24వ తేదీ నుంచి ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక పూజలు వేదపండితులు వెల్లటూరు శివరామకృష్ణ శర్మతో నిర్వహిస్తున్నారు. ధ్వజస్తంభంతో పాటు కాలభైరవ, నవగ్రహాలు ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేకంగా లక్ష్మి గణపతి హోమం, మహారుద్ర హోమం, నీరాజన మంత్ర పుష్పం, చతుర్వేద పారాయణం, దర్బారు సేవ, స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు పండితులు విశ్వనారాయణ శాస్త్రి, ప్రసాదశర్మలు ఆధ్వర్యంలో జరిగాయి. ఆలయాల వద్ద ప్రత్యేక పూజల ఏర్పాట్లను ట్రస్ట్ బోర్డు చైర్మన్ సుబ్బారావు, ఈఓ చెన్నకేశవరెడ్డిలు నిర్వహించారు. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు వచ్చి ప్రత్యేక పూజల్లో ఒక రోజు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్.పిచ్చయ్య యాదవ్, మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, గుప్త, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, మన్నవ వెంకటేశ్వర్లు, పాతకోటి రమణమ్మ వెంకటేశ్వర్లు, ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఇతర ప్రముఖులు ఆలయాల ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. మహిళలు కోలన్న ప్రదర్శన అలరించింది.

రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి

దొనకొండ: మండలంలోని గ్రామాల్లో జగనన్న లేఔట్ల లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని కనిగిరి ఆర్డీఓ పి.జాన్ నిర్వీణ్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వీఆర్‌ఓలతో సమావేశమై మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో జగనన్న లేఔట్ల రిజిస్ట్రేషన్‌లను పూర్తి చేయాలని సూచించారు. అలసత్వం, ఆలస్యం వద్దని, వీలైనంత వరకు వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 704 మందికి జగనన్న లేఔట్లు మంజూరయ్యాయని, అందులో 538 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారన్నారు. తహసీల్దార్ కె.సుజాతతో మాట్లాడి సిబ్బంది పనితీరుపై ఆర్డీఓ జాన్ నిర్వీణ్ సంతృప్తి వ్యక్తం చేశారు.

జంకెను కలిసిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు



జంకె, రాంబాబును సన్మానిస్తున్న పార్టీ నాయకులు

మార్కాపురం టౌన్: ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు కలిసి పార్టీ పరిస్థితిపై మాట్లాడారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించారు. వీరిని పొదిలి మండలం వైఎస్సార్ సీపీ నాయకులు అంజిరెడ్డి, కొండారెడ్డి, కొటిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు సన్మానించారు. పొదిలి మండలంలో పార్టీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



బాధితునికి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: పొదిలి మండలం బుచ్చన్నపాలెం గ్రామానికి చెందిన పల్లెర్ల చిన వెంకటేశ్వర్లు మోకాలు ఆపరేషన్ చేయించుకున్నాడు. దీనికి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.65 వేలు మంజూరయ్యాయి. పొదిలిలో బుధవారం గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు చేతుల మీదగా బాధితునికి చెక్కు పంపిణీ చేశారు. బాధితుడు వెంకటేశ్వర్లు జగనన్నకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, కేవీ రమణారెడ్డి, జి శ్రీనివాసులు, చెన్నారెడ్డి, నూర్జహాన్‌బేగం, గౌసియా బేగం, వినోద్, నాయబ్ రసూల్, రోటీబ్రదర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు తాటిపర్తి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

పుల్లలచెరువు: ఇటీవల మండలంలోని మర్రివేములలో ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి వినుకొండలో వైద్యసేవలు పొందుతున్న క్షతగాత్రులను యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం పరామర్శించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యసేవల గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. క్షతగాత్రులకు చంద్రశేఖర్ రూ.35 వేలు అందజేశారు. ఈయన వెంట ఏఎంసీ చైర్మన్ సింగారెడ్డి పోలిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాయకులు రోసిరెడ్డి, గడ్డం సుబ్బయ్య ఉన్నారు.

వైవీని సన్మానించిన ఎమ్మెల్యే రాంబాబు



వైవీ సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, షంషీర్

మార్కాపురం: ఇటీవల రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వైవీ సుబ్బారెడ్డిని మంగళవారం రాత్రి తాడేపల్లిలోని ఆయన నివాసంలో గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు పార్టీ నాయకులతో కలిసి అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్నా రాంబాబు గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలని, మంచి మెజార్టీ తేవాలని పార్టీ నాయకులకు సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్థాయిలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను గెలిపిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే రాంబాబు వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏఎంసీ చైర్మన్ షంషీర్ అలీబేగ్, ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్‌బాషా ఉన్నారు.



డ్వాక్రా మహిళలకు నమూనా చెక్కు అందజేస్తున్న ఏపీఐఐసీ చైర్మన్ జంకె, ఎమ్మెల్యే అన్నా

ఆడపడుచుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- పొదిలి మండలంలో 1065 గ్రూపులకు రూ.8.2 కోట్లు జమ
- ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న జంకె, అన్నా

పొదిలి రూరల్: రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా, ఆడపడుచుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పాలన సాగిస్తున్నారని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా జంకె వెంకటరెడ్డి, మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. పొదిలి-దర్శి రోడ్డులోని మంజునాథ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా పథకం నాల్గవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇద్దరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభలో వారు మాట్లాడుతూ పొదిలి మండలంలో 2023–2024 లో 1065 గ్రూపులకు, 10573 మంది సభ్యులకు గాను రూ.8,02,37,476 నగదును మహిళల ఖాతాల్లో జమ చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో పొదుపు సంఘాల ఆడపడుచులు ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి జగనన్న రుణం తీర్చుకోవాలన్నారు. తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి జై జగనన్న అంటూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం జంకెంకటరెడ్డి, అన్నారాంబాబును గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, ఈవోఆర్డీ కృష్ణ, ఏపీఎం మాణిక్యరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె నూర్జహాన్‌బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కే నరసింహారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జూపల్లి ఏడుకొండలు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వ్యవసాయ సలహామండలి సభ్యుడు కె సుబ్బారావు, పొదుపు సంఘాల మహిళలు ఉన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం

- ఆత్మీయ సమావేశంలో మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు



కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలంతా కలిసి ఐక్యంగా పని చేద్దాం..వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ రెండోసారి సీఎంగా చేసుకుందామని మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కార్యకర్తలకుపిలుపునిచ్చారు. పొదిలి-దర్శి రోడ్డులోని మంజునాథ కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అన్నా రాంబాబుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో 175 స్థానాల్లోనూ విజయం సాధించాలన్న సంకల్పంతో అభ్యర్థుల మార్పులు, చేర్పులు చేశారన్నారు. అధిష్టానం నిర్ణయాన్ని అందరూ శిరసావహించాలని సూచించడంతో, ఆ మేరకు తాను మార్కాపురం వచ్చినట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని..ఆశీర్వదించాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల వారీగా పార్టీ నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాంబాబును పార్టీ శ్రేణులు సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె నూర్జహాన్‌బేగం, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లంసుబ్బారెడ్డి,కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, వాణిజ్య విభాగం కార్యదర్శి యక్కలి శేషగిరిరావు, నిర్మమహేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంకణాల రమేష్, మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ ఎంపీపీ కే నరసింహారావు,మాజీ జెడ్పీటీసీ సాయిరాజేశ్వరరావు, జేసీఎస్ కన్వీనరు పేరం చంద్రబోస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు గుజ్జల గిరిబాబురెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ జూపల్లి ఏడుకొండలు,గూడూరి వినోద్, పుల్లిగర్ల శ్రీనివాసరావు, ఫిరోజ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నిత్య జీవితంలో సైన్స్‌తో ఉపయోగం

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



మార్కాపురం వాసవీ విద్యానికేతన్‌లో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

సాక్షి నెట్‌వర్క్: నిత్య జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను మరచిపోలేమని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబు అన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలోని వాసవి విద్యానికేతన్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. మార్కాపురంలోని అరవింద స్కూల్, శ్రీచైతన్య, కమలా కాన్సెప్ట్ స్కూల్, బేస్తవారిపేటలోని జెడ్పీ బాలికల హైస్కూల్, కంభంలోని వాసవీ విద్యానికేతన్, గొట్లగట్టులోని కేజీబీవీ, జెడ్పీ హైస్కూల్, కురిచేడులోని వైఆర్ జెడ్పీ హైస్కూల్, గిద్దలూరు జెడ్పీ బాలికల హైస్కూల్, తర్లుపాడు మండలం కలుజువ్వలపాడులోని జవహర్ నవోదయ విద్యాలయ-2లలో సైన్స్ ఎగ్జిబిషన్లు నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానాన్ని పెంచేందుకు సైన్స్‌ఫేర్‌లు దోహదపడతాయని వక్తలు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో సబ్‌కలెక్టర్ రాహుల్ మీనా ట్రైనీ డీఎస్పీ షాహబాజ్ అహ్మద్, బేస్తవారిపేట జెడ్పీ బాలికల హైస్కూల్ హెచ్ఎం కర్నాటి తిరుపతిరెడ్డి, కంభం వాసవీ విద్యానికేతన్ డైరెక్టర్ కల్పన, సీఐ రామకోటయ్య, గొట్లగట్టు కేజీబీవీ ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ, జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, మార్కాపురం అరవింద స్కూల్‌లో కరస్పాండెంట్ సి.వాణి, శ్రీచైతన్య హెచ్ఎం కృష్ణారెడ్డి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, ఆర్ఐ సురేంద్ర, డీస్ శ్రీనివాసులు, కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ పుల్లయ్య, కురిచేడు వైఆర్ జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జీఎస్ఆర్ సాయి, గిద్దలూరు జెడ్పీ బాలికల హైస్కూల్ హెచ్ఎం నాగభూషణ్‌రెడ్డి కలుజువ్వలపాడులోని జవహర్ నవోదయ విద్యాలయ-2 ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు శివకుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి 50 కుటుంబాలు



టీడీపీ నాయకులకు కండువా కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: పేదలకు జగనన్న అందించిన పథకాలకు ఫిదా అయ్యి టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు ముండ్లమూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన తాతపూడి జయరావు, జ్యోతి నాగార్జున, పంబా అశోక్, జ్యోతి వెంకట్రావులు తదితరులు స్పష్ట చేశారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో టీడీపీకి చెందిన నాయుడుపాలెం వాసులు 50 కుటుంబాలకు చెందిన 100 మందికి పైగా కార్యకర్తలు యనుముల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికీ దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యడ్లపల్లి శ్రీమాన్, మొండితోక ఇజ్రాయేలు, కాలువ పోగిలేష్, గుండాల గురవయ్య, యడ్లపల్లి రాంబాబు, మొండితోక అబ్రహం, మొండితోక స్టీవ, బెంజిమన్, మోజెష్ రాజేష్, విజయ్‌కుమార్, కోటేష్, బాలకోటయ్య ఉన్నారు. సర్పంచ్ గొర్రె శ్రీదేవి రాముడు, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, ఎంపీటీసీ బంకా నాగిరెడ్డి, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం నేడు

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని గురువారం ఉదయం ప్రారంభిస్తున్నట్లు జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి తెలిపారు. దర్శి రోడ్డులోని శ్రీనివాసనగర్ కాలనీలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.